ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 37 | పేజీలు: 5 | వెల: రూ.3/- | మంగళవారం 20 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## రాష్ట్రంలోని ఆ ఐదారుగురు
# సన్నాసులను పట్టించుకోను

- ఇందిరా గాంధీ లాంటి పౌరుషం ఉన్న ప్రధాని దేశానికి కావాలి
- 50 ఏండ్ల తర్వాత కూడా ప్రతి ఒక్కరి గుండెల్లో ఇందిరమ్మ ఉంది
- పెహల్గం దాడి తర్వాత.. ఇందిరమ్మ లాంటి ప్రధాని కావాలని కోరుతున్నారు
- 'ఇందిర సౌర గిరి జల వికాసం' ప్రారంభ సభలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు



**అచ్చంపేట, మే 19 (ప్రభాత ఉదయం):** దేశానికి ఇందిరా గాంధీ లాంటి పౌరుషం ఉన్న ప్రధాని కావాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 50 ఏండ్ల తర్వాత కూడా ప్రతి ఒక్కరి గుండెల్లో ఇందిరమ్మ ఉందన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. 'నల్లమల డిక్లరేషన్'ను సైతం ఆవిష్కరిం చారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం ఇదిరా గాంధీ గురించి మాట్లాడారు. "దేశానికి ఇందిరా గాంధీ లాంటి పౌరుషం ఉన్న ప్రధాని కావాలి. 50 ఏండ్ల తర్వాత కూడా ప్రతి ఒక్కరి గుండెల్లో ఇందిరమ్మ ఉంది. పెహల్గం దాడి తర్వాత.. ఇందిరమ్మ లాంటి ప్రధాని కావాలని ప్రజలు కోరుతున్నారు. ఇందిరా గాంధీ పాకిస్థాన్ ను రెండుగా చీల్చి.. నిటారుగా నిలబడింది." అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.

అనంతరం.. రాష్ట్రంలోని ప్రతిపక్షాలపై సీఎం రేవంత్ ఫైర్ అయ్యారు. సోషల్ మీడియాలో ఆ సన్నాసులు చేసే తప్పుడు ప్రచారం తనకు ..మిగతా 2లో




### అగ్ని ప్రమాద బాధితులకు
# అండగా ఉంటాం

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**క్షతగాత్రులకు ఓదార్పు.. సంఘటనపై ఆరా**
**మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు ఇవ్వాలని డిమాండ్**

**హైదరాబాద్ మే 19 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్: చార్మినార్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన వారిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. సోమవారం క్షతగాత్రులను పరామర్శించి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. ఈ క్రమంలో తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారు కేటీఆర్ ముందు కన్నీరు పెట్టుకోగా వారిని ఓదార్చారు. బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉ ంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదంలో బాధితులు సర్వం కోల్పోయారని, ప్రభుత్వం వారికి అండగా నిలుస్తూ.. ఐదు లక్షలు కాకుండా రూ. 25 లక్షలు పరిహారం ఇవ్వాలని, అవి వారి ఇంటిని, వ్యాపారాన్ని పున:నిర్మించు కోవడానికి ఉపయోగ పడుతాయని అన్నారు.అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు, ఫైర్ ఇంజన్‌లో నీళ్లు ఉంటే ..మిగతా 2లో

## డిక్లరేషన్లు కాదు..
# డెడికేషన్ కావాలి

**గతంలో ప్రకటించిన డిక్లరేషన్లు ఏమయ్యాయి**
**కాంగ్రెస్ నల్లమల డిక్లరేషన్‌పై హరీష్ విమర్శలు**



**హైదరాబాద్ మే 19 (ప్రభాత ఉదయం):** ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయిం ది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట డంబాచా రమని సెటైర్ వేశారు. తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకో వడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టు- కున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడిక్కడ ముందస్తు ..మిగతా 2లో





## అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ
# పుష్కరాలపై లేదా?

**రేవంత్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం**

**కాళేశ్వరం, మే 19 (ప్రభాత ఉదయం):** రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ సరస్వతి పుష్కరాల నిర్వహణపై లేకుండా పోయిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35కోట్లు మాత్రమే కేటాయించారని, ఆ నిధులు ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నిం చారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో మహాకుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు తమ ప్రభుత్వం అద్భుతమైన ఆతిథ్యం ఇచ్చిందని, కాళేశ్వరం పుష్కరా లకు విచ్చేసే 50 లక్షల మందికి రేవంత్ ప్రభుత్వం సరైన ఆతిథ్యం ఇవ్వలేకపోతోందని అసహనం వ్యక్తం చేశారు. పుష్కరాల నిర్వహణలో రేవంత్ ప్రభుత్వం విఫలమ వుతోందని బండి సంజయ్ విమర్శలు చేశారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఉండి ఉంటే దక్షిణాది మొత్తానికి సరస్వతి పుష్కరాలను పండుగగా నిర్వహించే వాళ్లమని చెప్పుకొచ్చారు బండి సంజయ్. అందాల పోటీలను నిర్వహించడానికి అభ్యంతరం లేదని... కానీ ఆధ్యాత్మిక పుష్కరాలను పట్టించుకోకపోవడం ..మిగతా 2లో



### కాళేశ్వరం కమిషన్ గడువు
# పొడిగింపు

**హైదరాబాద్ మే 19 (ప్రభాత ఉదయం):** కాళేశ్వరం ప్రాజెక్టు విఆరణ కమిషన్ గడువును ప్రభుత్వం మరో మారు పొడిగించింది. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు- గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీ-వల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు ..మిగతా 2లో

## కాళేశ్వరంలో కొనసాగుతున్న పుష్కరాలు

**పుణ్యస్నానాల కోసం తరలి వస్తున్న భక్తులు**

**కాళేశ్వరం, మే 19 (ప్రభాత ఉదయం):** కాళే శ్వరం వద్ద సరస్వతి పుష్కరాలు కొనసాగు తున్నాయి. ఐదోరోజు సోమవారం కూడా భక్తులు పుణ్యస్నానాలకు తరలి వచ్చారు. సోమవారం కావడంతో కాళేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగో రోజైన ఆదివారం సెలవు కావడంతో భారీగా భక్తులు తరలివచ్చారు. త్రివేణి సంగమ పుష్కరిణి ఐదురోజులుగా జనంతో సందడిగా మారింది. తెలంగాణతో పాటు- ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు పరవశిం చారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. శ్రీకా ళేశ్వర, ముక్తీశ్వర స్వామివార్లను దర్శించుకుం టున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలు సరస్వతి తీరం వెంట సైకత లింగాలు ఏర్పాటు- చేసి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. చీర, సారె సమర్పించి నదిలో దీపాలు వదిలారు. ముత్తయిదువులకు వాయినాలిచ్చి ఆశీర్వచనాలు పొందారు. సాయంత్రం సమయంలో నదీతీరాన సరస్వతి విగ్రహం ముందు నిర్వహించిన మహా హారతి క్రతువును చూసి భక్తులు పరవశించి పోయారు.

# కాల్పుల విరమణలో అమెరికా పాత్ర శూన్యం

**పార్లమెంటరీ కమిటీకి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వివరణ**



**న్యూఢిల్లీ, మే 19 (ప్రభాత ఉదయం):** భారతదేశం-పాకిస్థాన్ కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సోమవారం పార్లమెంటరీ కమిటీకి చెప్పారని ఓ కథనం తెలిపింది. సైనిక చర్యలను నిలిపివేయాలనే నిర్ణయం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక స్థాయిలో తీసుకున్నారని మిస్రీ నొక్కిచెప్పారని పార్లమెంటరీ వర్గాలు తెలిపినట్లు- పేర్కొంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్-పాక్ వివాదాన్ని ఆపడంలో తన పాత్ర గురించి పదే పదే ప్రస్తావించారు. ట్రంప్ వాదనలపై ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో మిస్రీ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ కనీసం ఏడుసార్లు కాల్పుల విరమణకు దోహదపడ్డానని బహిరంగంగా చెప్పుకున్నారు. ఈ అంశంపై భారతదేశం ఎందుకు మౌనంగా ఉందని పార్లమెంట్ ప్యానెల్‌లోని ఒక సభ్యుడు ప్రశ్నించారు. ముఖ్యంగా ట్రంప్ తన ప్రకటనలలో కశ్మీర్‌ను ప్రస్తావిస్తూనే ఉన్నారని మరో సభ్యుడు సూటిగా ప్రశ్నించారు. దీంతో భారతదేశం-పాకిస్థాన్ కాల్పుల విరమణ ద్వైపాక్షిక నిర్ణయం అని, మరే ఇతర దేశ ప్రమేయం లేదని పేర్కొంటూ విదేశాంగ కార్యదర్శి ఈ వాదనలను తోసిపుచ్చారని పార్లమెంట్ వర్గాలు తెలిపాయి. యుద్ధ విరమణ ఒప్పందంలో అమెరికా ఎటు-వంటి పాత్ర పోషించలేదని మిస్రీ ప్యానెల్‌కు వివరణ ఇచ్చారు. ఇంకా.. భారత్- పాకిస్థాన్ మధ్య వివాదం సంప్రదాయ యుద్ధ పరిధిలోనే ఉందని, ఇస్లామాబాద్ నుంచి ఎటు-వంటి అణ్వాయుధ దాడులకు సంబంధించిన అనుమానిత సంకేతాలు లేవని విదేశాంగ కార్యదర్శి పునరుద్ఘాటించారు. కానీ.. పాకిస్థాన్ చైనా మూలాల సైనిక హార్డ్‌వేర్‌ను ఉపయోగించడంపై ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై స్పందించిన విక్రమ్ మిస్రీ.. 'వారు ఏమి ఉపయోగించినా పర్వాలేదు. మనము వారి వైమానిక స్థావరాలను తీవ్రంగా దెబ్బతీశాం అని చెప్పినట్లు- తెలుస్తోంది. యుద్ధ సమయంలో కోల్పోయిన భారతీయ విమానాల సంఖ్య గురించిను చెప్పేందుకు మిస్రీ నిరాకరించారు. జాతీయ భద్రతా సమస్యలను పేర్కొంటూ వ్యాఖ్యానించలేదు.



జలమండలి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మీ ని కలసి వినతి పత్రం అందచేస్తున్న బీ ఆర్ ఎస్ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్

## మంచి నీటి సమస్యలు పరిష్కరించాలి

బుద్వేల్, మే 19(ప్రభాత ఉదయం) : మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ లో మంచినీరు లేక, సివరేజ్ పైప్ లైన్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బీ ఆర్ ఎస్ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్ కోరారు. ఈ మేరకు సోమవారం రాజేంద్రనగర్ డివిజన్ జలమండలి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మీ ని కలసి వినతి పత్రం అందచేశారు. ఈ సమస్య ను పలుమార్లు జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని పరిస్థితీ నెలకొందన్నారు. ఇప్పటికైనా వినాయక్ నగర్ ప్రజల సమస్యలను , సివరేజ్ పైప్ లైన్ తో పాటు వినాయక్ నగర్ ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూడాలన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్ రాము యాదవ్ , యూత్ అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్ , చిరంజీవి , అరుణ్ ముదిరాజ్, భూదేవి, అశోక్ కుమార్, సురేష్ ముదిరాజ్ , నరేష్ యాదవ్ పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ సేవాదల్ రాజేంద్రనగర్ అధ్యక్షునిగా మహ్మద్ సమీర్ ఖాన్

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న సమీర్ ఖాన్

రాజేంద్రనగర్,మే19(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదల్ అధ్యక్షునిగా మహమ్మద్ సమీర్ ఖాన్ నియమితులయ్యారు.ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..పార్టీ సేవాదల్ అధ్యక్షునిగా సమీర్ సంపూర్ణంగా పని చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సమీర్ మాట్లాడుతూ..సేవాదల్ తరపున ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.తనకు ఈ అవకాశం కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు.ఇదే స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి పని చేస్తానని వివరించారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### కలెక్టర్ కలెక్టర్ సి.నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా,మే19(ప్రభాత ఉదయం) ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ ప్రక్రియను వేగవంతం చేయాలని,గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత ఎంపీడీవోలను మున్సిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్,తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ ప్రక్రియ,రాజీవ్ యువ వికాసం,తాగునీటిపై సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు.మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీఓలు తమ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించడం జరిగింది. ఈనెల 25వ తేదీ వరకు గ్రౌండింగ్ ప్రక్రియ మొత్తం 100 శాతం పూర్తి చేయాలని ఎంపీడీవోలకు,మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.మంజూరి అయిన ప్రతి ఒక్కటి గ్రౌండ్ చేయాలని తెలిపారు.స్పెషల్ డ్రైవ్ లాగా నిర్వహిస్తూ ఎంపీడీవోస్,మున్సిపల్ కమిషనర్లు అందరూ గడువులోపు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రాజీవ్ వికాసంపై సమీక్షిస్తూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించడం జరిగింది. మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా తాగునీటిపై సమీక్షిస్తూ వేసవిలో ఇప్పటి వరకు జిల్లాలో తాగునీటి సమస్యలు రాకుండా బాగా పని చేయడం జరిగిందని,రాబోయే 20 రోజుల వరకు కూడా ఇదే విధంగా ఎలాంటి సమస్యలు,ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పని చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్,డిఆర్ఓ సంగీత,జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి,ఆర్డీఓలు వెంకట్రెడ్డి,అనంత్ రెడ్డి,డీఆర్డీఎ పిడి శ్రీలత, మైనార్టీ వెల్ఫేర్ అధికారి నవీన్ కుమార్ రెడ్డి,బీసీ వెల్ఫేర్ అధికారి కేషురామ్,ఈడీ ఎస్.సి. కార్పొరేషన్ పద్మావతి, ఈఈ.మిషన్ భగీరథ రాజేశ్వర్ రావు,ఎఈలు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

మొదటి పేజీ తరువాయి...

సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

## అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ పుష్కరాలపై లేదా?

మొదటి పేజీ తరువాయి...

సరికాదని అన్నారు. సరస్వతి పుష్కరాలు నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. ఇంత పెద్దఎత్తున జరుగుతున్న పుష్కర పండగకు ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ. 35 కోట్లు ఎలా సరిపోతాయని నిలదీశారు. అందాల పోటీలకు రూ.300 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం ఆధ్యాత్మికతకు రూ. 35 కోట్లు వెచ్చించడమేంటని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ తన సతీమణి అపర్ణతో కలిసి సోమవారం మధ్యాహ్నం కాళేశ్వరం విచ్చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు కేంద్రమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య కేంద్రమంత్రి దంపతులు పుష్కర స్నానాన్ని ఆచరించారు. అక్కడి నుంచి నేరుగా శ్రీకాళేశ్వర ముక్తేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. బండి సంజయ్ దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. అంతకుముందు పుష్కరఘాట్ వద్ద, ఆ తర్వాత కాళేశ్వరస్వామి ఆలయం వద్ద మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే సరస్వతి పుష్కర స్నానం చేయడం చాలా సంతోషంగా ఉందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

'సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం విచ్చేసి పుష్కర స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉంది. గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమం ఇది. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు హాజరై స్నానమాచరించడం ఆనందంగా ఉంది. దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, వారి కష్టాలన్నీ తొలగిపోవాలని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశానికి మరింతగా సేవలు అందించేలా దీవించాలని ఆ స్వామివారిని ప్రార్థించా' అని బండి సంజయ్ తెలిపారు.



### కాళేశ్వరం చాలా శక్తివంతమైన ప్రాంతం...

'ఏమైనా మాట్లాడితే కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నిస్తారు. అన్నీ కేంద్రమే చేస్తే ఇక రాష్ట్రం ప్రభుత్వం ఎందుకు. కేవలం ఒక ఏరియాకే పుష్కరాలను పరిమితం చేయడం సరికాదు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులందరి కోరికలు తీర్చాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నా. కాళేశ్వరం చాలా శక్తివంతమైన ప్రాంతం. గత కేసీఆర్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మనకు చాలా చెడ్డ పేరు వచ్చింది. అలాగే గత ప్రభుత్వం కాళేశ్వరం ఆలయానికి రూ.100 కోట్లు ఇస్తానని మొండిచేయి చూపింది. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి కూడా రూ. 200 కోట్లు ఇస్తానని హామీ ఇచ్చారు. గతంలో వేములవాడకూ ఇలానే హామీ ఇచ్చారు. కానీ ఎన్ని నిధులిచ్చారో ప్రజలందరికీ తెలుసు. ఇప్పటికైనా వట్టి హామీలను పక్కనపెట్టి కాళేశ్వరాన్ని అద్భుతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి' అని కేంద్రమంత్రి బండి సంజయ్ కోరారు.

## డిక్లరేషన్లు కాదు.. డెడికేషన్ కావాలి

మొదటి పేజీ తరువాయి...

అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బంధించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టు-కున్న ఆవేశం తప్ప, కం-టె-ంట్ లేదు, కాం-టె-స్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవా-టైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని డబ్బా కొట్టు-కున్నడని చెప్పారు. అవును రేవంత్ రెడ్డి గారూ.. మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారు అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటు-న్నందుకు.. కల్లాల దగ్గర పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టు-కుంటు-న్నందుకు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటు-న్నందుకు రైతులు.. మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీ-ల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని అన్నారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5 లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటు-తున్నారని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటు-న్నారని చెప్పారు. ఇంకా పింఛన్లు పెంచుతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు.. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రి-టైర్డ్ ఉ ద్యోగులు.. తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుంటున్నారని తెలిపారు.

## రాష్ట్రంలోని ఆ ఐదారుగురు సన్నాసులను పట్టించుకోను

మొదటి పేజీ తరువాయి...

లెక్క కాదని.. లబ్ధిపొందిన వాళ్ళు గుర్తు పెట్టుకుంటే చాల న్నారు. విషం చిమ్మాలని చూస్తున్నారని.. వాళ్ళ గురించి తాను పట్టించుకోనని మరోసారి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐదారుగురు సన్నాసులు ఉండొచ్చని.. వాళ్ళ గురించి పట్టించుకోనన్నారు. నల్లమల్ల బిడ్డగా ఆ ప్రాంతం గురించి సీఎం ప్రస్తావించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతమని.. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటానన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటునని మరోసారి భరోసా ఇచ్చారు. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారని.. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

### ఎంపీ క్యాంప్ ఆఫీసులో సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

వరంగల్ మే 19, (ప్రభాత ఉదయం బ్యూరో) అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. సోమవారం హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు 3లక్షల 94 వేల 500 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసారు. ప్రజా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందని ఎంపీ అన్నారు. ఈ సందర్భంగా చెక్కు మంజూరు కోసం సహకారాలు అందించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

మొదటి పేజీ తరువాయి...

గుల్జార్ హౌజ్ అగ్నిప్రమాదంలో ప్రాణ నష్టం తగ్గేదని అభిప్రాయపడ్డరు. ఫైర్ బ్రిగేడ్‌కు సరైన మాస్క్ లు లేకపోవడంలో వాళ్లు లోపలికి వెళ్లి బాధితులను కాపాడలేకపోయారన్నారు.. అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ, ఇలాంటి మౌలిక సదుపాయల కల్పనపై పెడితే బాగుంటుందని అన్నారు.. 125 సంవత్సరాల నుంచి చార్మినార్ దగ్గర ఉంటున్న అగర్వాల్ కుటుంబంలో 17 మంది చనిపోవడం హైదరాబాద్ చరిత్రలోనే విషాదకరమని పేర్కొన్నారు.

### కేటీఆర్ ఇంకా ఏమన్నారంటే

గుల్జార్ హౌజ్ అగ్నిప్రమాద సంఘటన హైదరాబాద్ చరిత్రలోనే విషాదకరం. గుల్జార్ హౌస్ గురించి తెలియని వాళ్లు హైదరాబాద్, తెలంగాణలో ఎవరూ లేరు. 125 సంవత్సరాల నుంచి చార్మినార్ దగ్గర ఉంటున్న అగర్వాల్ కుటుంబంలోని 17 మంది చనిపోవడం మనసున్న ప్రతీ ఒక్కరిని కలిచివేసింది. బాధిత కుటుంబసభ్యులు ఎవరినీ నిందించడం లేదు. కాని వారు కొన్ని విషయాలు చెప్పారు. ఫైర్ బ్రిగేడు నీళ్లు లేకుండా వచ్చింది. ఫైర్ బ్రిగేడ్ వాళ్లు సరైన మాస్కులు లేకుండా రావడంతో లోపలికి వెళ్లలేకపోయారు. అంబులెన్స్ లలో కూడా ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు లేకపోవడం దారుణం. ఈ కనీస సదుపాయలు ఫైర్ ఇంజన్లు, అంబులెన్స్ లో ఉంటే కొన్ని ప్రాణాలు బతికేవని బాధిత కుటుంబ సభ్యులు అంటున్నారు. అగ్నిప్రమాదం జరగగానే స్థానికులైన హిందువులు, ముస్లింలు పెద్ద సంఖ్యలో వచ్చి మమ్మల్ని కాపాడారని చెప్పారు. మాకు జరిగిన నష్టం రాబోయే రోజుల్లో ఎవరికీ జరగకూడదని కోరుకుంటున్నారు. భవిష్యత్తులో ఎవరు చనిపోకుండా చూడమని కోరారు. నేను రాజకీయం చేయడానికి రాలేదు. ఎవరినీ విమర్శించడం లేదు. కాని ఎండాకాలం వచ్చిందంటే మున్సిపల్ శాఖ మంత్రి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణ, ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన చర్యల మీద రివ్యూ సమావేశం పెట్టుకోవాలి. పాతబస్తీ అత్యధిక జనసాంద్రత ఉన్న ప్రదేశం. ఏదైనా ప్రమాదం జరిగితే ఫైర్ ఇంజన్లు, అంబులెన్స్ లు రావడానికి కూడా వీలుకాలేదు. అధికారులకు నిరంతరం ట్రైనింగ్ ఇవ్వాలి. తరుచుగా మాక్ డ్రిల్స్ నిర్వహించాలి. ఇవేవి జరగలేదు. ఇది మంచిది కాదు. అంబులెన్స్ లు వచ్చినయి కాని అందులో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు లేకపోవడంతోనే ఎక్కువ ప్రాణ నష్టం జరిగింది. ఎనిమిది మంది చిన్నారులు తమ కళ్లముందే చనిపోయారని చెపుతున్నారు. ప్రాణాలు పోయిన తర్వాత నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం కాకుండా భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణనష్టం జరగకుండా చూడండి. అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ ఇలాంటి వాటిపై కూడా పెట్టండి. అందాల పోటీలపై పెట్టే ఖర్చు ఇలాంటి సందర్భాల్లో ఉండాల్సిన మౌలిక సదుపాయలపై పెట్టండి. రేవంత్ రెడ్డి దగ్గరనే హోం, మున్సిపల్ శాఖలు ఉన్నాయి. సంఘటన స్థలం దగ్గరికి రేవంత్ రెడ్డి వస్తే బాగుండేది.ఐదు లక్షల నష్టపరిహారం సరిపోదు. ఇంటికి, వ్యాపారానికి తీవ్ర నష్టం జరిగింది. 125 సంవత్సరాల నుంచి హైదరాబాద్ లో ఉంటున్న అగర్వాల్ కుటుంబం మళ్లీ తమ వ్యాపారం ప్రారంభించుకోడానికి ప్రభుత్వం సహకరించాలి.రూ. 25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను.బీఆర్ఎస్ తరపున కూడా ఆదుకునే ప్రయత్నం చేస్తాము. రాజకీయం చేయడానికి రాలేదు. ఇలాంటి కడుపు కోత ఇంకెవరికి రాకూడదని వచ్చాను.ప్రభుత్వం మానవత్వంతో స్పందించాలని కోరుతున్నాను.

## ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

### పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్

కూకట్‌పల్లి,మే 19 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని మూడో రోడ్డు లోని శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో సోమవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఇక్కడ జరిగిన పూర్ణ హోమం ఇతర పూజా కార్యక్రమాలలో రమేష్ పాల్గొని నిర్వాహకులను అభినందించారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు ఎల్లారెడ్డి, ఎమ్మెస్ ఎన్ రాజు, నాయకులు ప్రవీణ్, నితీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





మున్నార్ లోని తేయాకు తోటలు



తేయాకు తోటల్లో సందర్శకులు

## పర్యాటకులతో కిటకిటలాడుతున్న మున్నార్ చుట్టు పక్కల ప్రాంతాలు

బుద్వేల్, మే 19 (ప్రభాత ఉదయం): కేరళలోని మున్నార్ పరిసర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిటలాడుతున్నాయి. మున్నార్ అందాలను తిలకించడానికి దేశంలోని నలు మూలల నుంచి వేలాది మంది పర్యాటకులు తరలి వచ్చారు. ఎటు చూసినా పచ్చదనంగా ఉండడమే ఇక్కడ ప్రత్యేకత. చల్లని వాతావరణం , మధ్య మధ్యలో కురిసే వర్షం తో పర్యాటకులు పరవశం చెందుతున్నారు.

## కురుమల స్మశాన వాటికల అభివృద్ధి కోసం కృషి చేస్తా

### కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

కూకట్‌పల్లి,మే 19 (ప్రభాత ఉదయం) కురుమ కులస్తుల స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఎల్లవేళల కృషి చేస్తానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ శివాలయం నగర్ సమీపంలో ఉన్న ఇండస్ట్రియల్ ఏరియాలో కురుమ కులస్తులకు సంబంధించిన స్మశాన వాటిక కొరకు స్మశాన వాటిక అభివృద్ధి కొరకు రూ. 31 లక్షల నిధులతో సోమవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానిక కుర్మ కులస్తుల పెద్దలతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ మేరకు కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ గత రెండు నెలల కింద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డివిజన్లోని అన్ని స్మశాన వాటికలు సందర్శించి దానిలో మిగిలి ఉన్న పనుల ఏర్పాటు కొరకు అంచనాలు తయారు చేసి రూ.31 లక్షల నిధులు మంజూరు చేపించారు. అందులో భాగంగా సోమవారం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంచి మహేందర్, కంచి స్వామి, కంచి చిట్టిబాబు, కంచి శివ, శ్రీనివాసరెడ్డి, రాధాకృష్ణ, బాపిరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# దుంప కూరగాయలతో జాతీయ పోషకాహార భద్రత సుసాధ్యం




## స్వామీ వారికి రెండు తులాల బంగారం సమర్పణ

బుద్వేల్, మే 19 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవుపల్లి డివిజన్ టీఎన్జీవోస్ కాలనీలో కొలువు దీరిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 8వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా పద్మశాలి పురం సాయి కాలనీకి చెందిన ఏపీ చారి , శ్రీలక్ష్మి కుటుంబ సభ్యులు స్వామి వారికి రెండు తులాల బంగారాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఏపీ చారి కుటుంబ సభ్యులను సన్మానించారు.



గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాద మృతుల కుటుంబాలను పరామర్శించిన బీ ఆర్ ఎస్ కార్య నిర్వహణ అధ్యక్షుడు కే టీ ఆర్, మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్ లు

## గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాద మృతుల కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ కార్యనిర్వాణ అధ్యక్షుడు కేటీఆర్

బుద్వేల్ , మే 19(ప్రభాత ఉదయం): చార్మినార్ గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన రాజేంద్రనగర్ సర్కిల్ గౌతమ్ నగర్ కాలనీలో నివాసం ఉండే బాధిత కుటుంబ సభ్యులను సోమవారం బీ ఆర్ ఎస్ కార్య నిర్వహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కే టీ ఆర్, మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్ లు పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంపై బాధితులు తమ గోడును కేటీఆర్ కు విన్నవించుకున్నారు..



డిప్యూటీ కమిషనర్ కే రవికుమార్ కు వినతిపత్రం అందజేస్తున్న మైలార్ దేవుపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్ తదితరులు

## వినాయక్‌నగర్‌లో అభివృద్ధి పనులు చేపట్టండి

బుద్వేల్, మే 19(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ బస్తీ ప్రధాన రహదారి బిటి రోడ్డు కొంత మేరకు గుంతల మయంగా మారి ప్రజలకు ఇబ్బందికరంగా మారింది అట్టి రోడ్డుని ఇంటి నంబర్ 8-5-5/26 నుండి 8-5-5/113 దాదాపు గ (25) మీటర్ల వరకు మరమ్మత్తులు చేసి వినాయక్ నగర్ రహదారిని బాగు చేయవలసిందిగా కోరుతున్నాము. స్ట్రీట్ లైట్ మరమ్మతులు చేయలేని కారణంగా అంధకారంలో వినాయక నగర్ బస్తిలో దొంగలు పడి ఇళ్ల లోని సామాగ్రిని దోచుకెళ్తున్నారని గుర్తు చేశారు. స్ట్రీట్ లైట్ మరమ్మతులు చేయించాలన్నారు . కోరుకుంటున్నాము. కొన్నిచోట్ల సీసీ రోడ్డు , బీటీ రోడ్డు లేక వినాయక్ నగర్ ప్రజలు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. అధికారులు వినాయక్ నగర్ బస్తీ నీ ఒకసారి సందర్శించి పనులు చేపట్టాలని కోరారు.

### జాతీయ సదస్సులో ఉద్యానవర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి రాజిరెడ్డి, ఐసిఏఆర్ నిపుణులు



జాతీయ సదస్సులో పాల్గొన్న ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి

బుద్వేల్, మే 19(ప్రభాత ఉదయం): అనాదిగా వస్తున్న దుంప కూరగాయల సాగుతో దేశంలో పోషకాహార భద్రత సాధించడంతోపాటు, ఉపాధి, ఎగుమతి అవకాశాలు చాలా మెండుగా ఉంటాయని దుంప కూరలపై హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసిన సదస్సులో తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ప్రతినిధులు అన్నారు. హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో ఉద్యాన కళాశాల వేదికగా జరిగిన దుంప కూరగాయలపై అఖిలభారత పంటల సమన్వయ పరిశోధన పథకం 25వ వార్షిక గ్రూప్ సదస్సును కేరళలోని దుంప కూరగాయల పరిశోధన సంస్థ, తెలంగాణలోని కూరగాయల పరిశోధన కేంద్రం సంయుక్తంగా రెండు రోజులపాటు 19, 20వ తేదీల్లో నిర్వహిస్తున్నాయి. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స లర్ డాక్టర్ దండ రాజిరెడ్డి మాట్లాడుతూ. .. తరుముకొస్తున్న పర్యావరణ మార్పులను దీటుగా తట్టుకోవడంతోపాటు దేశం మొత్తానికి పోషకాహార భద్రత, అలాగే రైతులకి అధిక ఆదాయాన్నిచ్చేందుకు దుంప కూరలు భవిష్యత్తు ఆశాజనకాలుగా ఉన్నాయని అన్నారు. అన్ని పంటల సాగు సరళిలో కచ్చితంగా సాగు చేసుకోగలవి, అలాగే పెరట్లో సైతం పెరిగే శక్తి గలవి దుంప కూరలు అన్నారు. తక్కువకాలంలో వచ్చే నూతన రకాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లకి అనుసంధానం చేసి, దేశంలోని ప్రతి పట్టణం చుట్టుపక్కల 50 కిలోమీటర్ల దూరంలో దుంప కూరగాయల సాగును ప్రోత్సహిస్తే వీటి అందుబాటు వినియోగదారులకు పెరుగుతుందని తెలిపారు. ఎగుమతులు పెంచేందుకు ప్రాసెసింగ్ పరిశ్రమలను భారీ ఎత్తున ప్రోత్సహించడం, దిగుబడి, ఉత్పాదకత పెంచడంతోపాటు ఖర్చులు తగ్గించే సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులో తీసుకు వస్తే దేశంలోని దుంపల సాగులో విప్లవాత్మక మార్పులు ఉంటాయని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. ఇటీవల అధ్యయనం ప్రకారం ఉద్యాన పంటల సాగుతో రైతు కుటుంబాల సరాసరి ఆదాయం నెలకు 13000 నుండి14000 రూపాయలు ఉంటే ఇతర పంటల సాగుతో కేవలం 3000 నుండి 4000 రూపాయలు మాత్రమే ఉందని అన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సంజయ్ కుమార్ సింగ్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ పోషకాలతో ఉండి, బయో ఫోర్టిఫైడ్ రకాలను భారీగా రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రసాయనాల వినియోగం, ఎరువులు, ఇతర ఉత్పత్తి కారకాలను తగ్గించడంతోపాటు స్థానికంగా దొరికే సేంద్రియ ఎరువులు, బొటానికల్స్ వాడినట్లయితే వీటి సాగు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో దుంప కూరగాయల ఉత్పాదకత చాలా తక్కువని, వీటిని పెంచేందుకు అవసరమైన పరిశోధనలు ముమ్మరం చేయాలని శాస్త్రవేత్తలను కోరారు. ఐ సీ ఏ ఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుధాకర్ పాండే మాట్లాడుతూ... ప్రపంచంలో వరి, అపరాల తర్వాత ప్రధాన పంటలలో మూడో స్థానంలో దుంప కూరగాయలు ఉన్నాయని, కూరగాయల్లో 4.6 నుంచి 5 శాతం, అలాగే ప్రపంచవ్యాప్తంగా 6% ఈ పంటలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికీ 155 రకాలను విడుదల చేశామని, అధిక సాంద్ర పద్ధతులపై పరిశోధనలు సాగుతున్నాయని, వైరల్ రోగాలను తట్టుకునే రకాలను రూపొందించడంతోపాటు, జినోమిక్ రిసోర్సెస్ పై పరిశోధన చేయబడినట్లైతే భవిష్యత్తులో దేశంలో ఉన్న హిడెన్ హంగర్ ను దుంప కూరలతో తరిమి వేయవచ్చని ఆయన పేర్కొన్నారు. స్థానిక వాతావరణ పరిస్థితుల్లో బాగా దిగుబడినిచ్చే, తక్కువ కాలంలో వచ్చే రకాలు, అలాగే నీటి సామర్థ్యం ఎక్కువగా ఉన్న రకాలను రూపొందించినట్లయితే భవిష్యత్తులో కూరగాయల సాగు విస్తీర్ణం భారీగా పెరుగుతుందని, కేరళలోని త్రివేంద్రంలో గల కేంద్రీయ దుంప కూరగాయల పరిశోధన స్థానం డైరెక్టర్ డాక్టర్ డాక్టర్ జి. బైజు అన్నారు. తృణధాన్యాలను మించిన సమతుల ఆహారాన్ని అందించే శక్తి దుంపకూరలకుందని ఆయన తెలిపారు.

గత ఆరు, ఏడు దశకాలుగా వరి, ఇతర ధాన్యాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల విలువైన దుంప కూరలు మరుగున పడ్డాయని పదవ జోన్ ఐసిఏఆర్ అటారి డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్ మీరా అన్నారు. పోషక గనులుగా, పర్యావరణ మార్పులు తట్టుకుని నిలబడే పంటలుగా దుంప కూరలు ఉన్నాయని గుర్తు చేశారు. దుంప కూర కాయల స్మార్ట్ క్లస్టర్ల ఏర్పాటు చేసి, నిలువ అవకాశాలు పెంచడంతోపాటు పంటల బ్రాండింగ్ చేయాలని, మెరుగైన మార్కెటింగ్ కోసం స్వయం సహాయక బృందాలతో కలిసి పని చేయాలని ఆయన అన్నారు.

2024-25 సంవత్సరానికి గాను బెస్ట్ ఏఐసిఆర్పి దుంప కూరగాయల కేంద్రంగా బిఎస్కెకే వి, డాపోలి, మహారాష్ట్ర ఎన్నికయింది. అలాగే అధిక రెవిన్యూ జనరేషన్ సంపాదించిన వాటిల్లో మొదటి స్థానంలో యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్, ధార్వాడ్, మహారాష్ట్రలోని డాపోలి రెండో స్థానంలో, మూడో స్థానంలో గుజరాత్లోని నవసారి వ్యవసాయ విశ్వవిద్యాలయం నిలిచాయి.కార్యక్రమంలో వర్సిటీ పరిశోధన సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, రిజిస్టర్ డాక్టర్ భగవాన్, కూరగాయల పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ డి. అనిత కుమారి, 20 పైగా రాష్ట్రాల నుండి, 21 పరిశోధన కేంద్రాల 50 మంది శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, నిపుణులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డులు పొందిన నాయకులు



దళిత రత్న అవార్డులు పొందిన నాయకులు

బుద్వేల్, మే 19 (ప్రభాత ఉదయం): సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో దళిత రత్న అవార్డుల మహోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యములో 2025 మహనీయుల జయంతి కమిటీ ఆధ్వర్యములో రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన దళిత నాయకులకు ఈ సందర్భంగా దళిత రత్న అవార్డులు బహుకరించారు. దళిత నాయకులు ఇటిక రాజు మాదిగ, ఎమ్.ఆర్.పి.ఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ , రాజేంద్రనగర్ సర్కిల్ దళిత నాయకులు పోయిల జీవన్ దాస్ ల చేతులమీదుగా దళితరత్న అవార్డులు ప్రధానం చేయడం జరిగింది,అవార్డులు అందుకున్న వారిలో పొయిల మోహన్ రావు,టి. ఆర్.శ్రీరాములు మాదిగ,గోల్కొండ రాజు కుమార్ మాదిగ,జాలిగం జనార్ధన్ మాదిగ,పలుగుచెరువు మహేష్ మాదిగ,ఎడ్లకాడి సూర్యం మాదిగ,ఎన్. వెంకటేష్ మాదిగ,వీర్లపల్లి నవీన్ మాదిగ,యంజాల కిషోర్ మాదిగ, జి .చంద్రయ్య మాదిగలు ఉన్నారు.

# దుంప కూరగాయలతో జాతీయ పోషకాహార భద్రత





## ఉద్యానవర్సిటీ వైస్ ఛాన్సర్ రాజిరెడ్డి

రాజేంద్రనగర్,మే19(ప్రభాత ఉదయం) అనాదిగా వస్తున్న దుంప కూరగాయల సాగుతో దేశంలో పోషకాహార భద్రత సాధించడంతోపాటు, ఉపాధి,ఎగుమతి అవకాశాలు చాలా మెండుగా ఉంటాయని తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి,భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ప్రతినిధులు అన్నారు.దుంప కూరలపై హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసిన సదస్సులో రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాల వేదికగా జరిగిన దుంప కూరగాయలపై అఖిలభారత పంటల సమన్వయ పరిశోధన పథకం 25వ వార్షిక గ్రూప్ సదస్సును కేరళలోని దుంప కూరగాయల పరిశోధన సంస్థ,తెలంగాణలోని కూరగాయల పరిశోధన కేంద్రం సంయుక్తంగా రెండు రోజులపాటు19,20వ తేదీల్లో నిర్వహిస్తున్నాయి.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి మాట్లాడుతూ...తరుముకొస్తున్న పర్యావరణ మార్పులను దీటుగా తట్టుకోవడంతోపాటు దేశం మొత్తానికి పోషకాహార భద్రత,అలాగే రైతులకి అధిక ఆదాయాన్నిచ్చేందుకు దుంప కూరలు భవిష్యత్తు ఆశాజనకాలుగా ఉన్నాయని అన్నారు.అన్ని పంటల సాగు సరళిలో కచ్చితంగా సాగు చేసుకోగలవి,అలాగే పెరట్లో సైతం పెరిగే శక్తి గలవి దుంప కూరలు అన్నారు. తక్కువకాలంలో వచ్చే నూతన రకాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు,ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లకి అనుసంధానం చేసి, దేశంలోని ప్రతి పట్టణం చుట్టుపక్కల 50 కిలోమీటర్ల దూరంలో దుంప కూరగాయల సాగును ప్రోత్సహిస్తే వీటి అందుబాటు వినియోగదారులకు పెరుగుతుందని తెలిపారు.ఎగుమతులు పెంచేందుకు ప్రాసెసింగ్ పరిశ్రమలను భారీ ఎత్తున ప్రోత్సహించడం,దిగుబడి,ఉత్పాదకత పెంచడంతోపాటు ఖర్చులు తగ్గించే సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులో తీసుకు వస్తే దేశంలోని దుంపల సాగులో విప్లవాత్మక మార్పులు ఉంటాయని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు.ఇటీవల అధ్యయనం ప్రకారం ఉద్యాన పంటల సాగుతో రైతు కుటుంబాల సరాసరి ఆదాయం నెలకు రూ 13 వేల నుండి రూ 14 వేలు ఉంటే ఇతర పంటల సాగుతో కేవలం రూ.3 వేల నుండి 4వేలు మాత్రమే ఉందని అన్నారు.భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సంజయ్ కుమార్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.పోషకాలతో ఉండి,బయో ఫోర్టిఫైడ్ రకాలను భారీగా రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.రసాయనాల వినియోగం, ఎరువులు,ఇతర ఉత్పత్తి కారకాలను తగ్గించడంతోపాటు స్థానికంగా దొరికే సేంద్రియ ఎరువులు,బొటానికల్స్ వాడినట్లయితే వీటి సాగు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు.ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో దుంప కూరగాయల ఉత్పాదకత చాలా తక్కువని,వీటిని పెంచేందుకు అవసరమైన పరిశోధనలు ముమ్మరం చేయాలని శాస్త్రవేత్తలను కోరారు.ఐసిఏఆర్అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుధాకర్ పాండే మాట్లాడుతూ... ప్రపంచంలో వరి,అపరాల తర్వాత ప్రధాన పంటలలో మూడో స్థానంలో దుంప కూరగాయలు ఉన్నాయని, కూరగాయల్లో 4.6 నుంచి 5 శాతం,అలాగే ప్రపంచవ్యాప్తంగా 6 శాతం ఈ పంటలు ఉన్నాయని తెలిపారు.ఇప్పటికీ 155 రకాలను విడుదల చేశామని,అధిక సాంద్ర పద్ధతులపై పరిశోధనలు సాగుతున్నాయని,వైరల్ రోగాలను తట్టుకునే రకాలను రూపొందించడంతోపాటు,జినోమిక్ రిసోర్సెస్ పై పరిశోధన చేయబడినట్లైతే భవిష్యత్తులో దేశంలో ఉన్న దాచిన ఆకలిను దుంప కూరలతో తరిమి వేయవచ్చని ఆయన పేర్కొన్నారు. స్థానిక వాతావరణ పరిస్థితుల్లో బాగా దిగుబడినిచ్చే, తక్కువ కాలంలో వచ్చే రకాలు,అలాగే నీటి సామర్థ్యం ఎక్కువగా ఉన్న రకాలను రూపొందించినట్లయితే భవిష్యత్తులో కూరగాయల సాగు విస్తీర్ణం భారీగా పెరుగుతుందని,కేరళలోని త్రివేంద్రంలో గల కేంద్రీయ దుంప కూరగాయల పరిశోధన స్థానం డైరెక్టర్ డాక్టర్ డాక్టర్ జి.బైజు అన్నారు.తృణధాన్యాలను మించిన సమతుల ఆహారాన్ని అందించే శక్తి దుంపకూరలకుందని ఆయన తెలిపారు.గత ఆరు,ఏడు దశకాలుగా వరి, ఇతర ధాన్యాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల విలువైన దుంప కూరలు మరుగున పడ్డాయని పదవ జోన్ ఐసిఏఆర్ అటారి డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్ మీరా అన్నారు.పోషక గనులుగా,పర్యావరణ మార్పులు తట్టుకుని నిలబడే పంటలుగా దుంప కూరలు ఉన్నాయని గుర్తు చేశారు.దుంప కూర కాయల స్మార్ట్ క్లస్టర్ల ఏర్పాటు చేసి,నిలువ అవకాశాలు పెంచడంతోపాటు పంటల బ్రాండింగ్ చేయాలని, మెరుగైన మార్కెటింగ్ కోసం స్వయం సహాయక బృందాలతో కలిసి పని చేయాలని ఆయన అన్నారు. 2024-25 సంవత్సరానికి గాను బెస్ట్ ఏఐసిఆర్పి దుంప కూరగాయల కేంద్రంగా బిఎస్కెకే వి.డాపోలి, మహారాష్ట్ర ఎన్నికయింది.అలాగే అధిక రెవిన్యూ జనరేషన్ సంపాదించిన వాటిల్లో మొదటి స్థానంలో యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్,ధార్వాడ్, మహారాష్ట్రలోని డాపోలి రెండు,మూడో స్థానంలో గుజరాత్లోని నవసారి వ్యవసాయ విశ్వవిద్యాలయం నిలిచాయి.ఈ కార్యక్రమంలో వర్సిటీ పరిశోధన సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ,రిజిస్టర్ డాక్టర్ భగవాన్,కూరగాయల పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ డి.అనిత కుమారి,మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య,20 పైగా రాష్ట్రాల నుండి,21 పరిశోధన కేంద్రాల 50 మంది శాస్త్రవేత్తలు,ప్రొఫెసర్లు,నిపుణులు పాల్గొన్నారు.

## జిల్లాలో 25.2 మి.మీ వర్షపాతం నమోదు

గద్వాల జిల్లా ప్రతినిధి, మే19(ప్రభాత ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లాలో ఆదివారం కురిసిన వర్షం.. అన్నదాతలను ఆగంచేసింది. ఇప్పటికే కురిసిన వర్షాల వల్ల అన్నదాతలు భారీగా నష్టపోయారు. ఇప్పుడు మళ్లీ వర్షం కురుస్తుండటంతో ఇంకెంత నష్టం వాటిల్లుతుందోనిన ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఆదివారం నాటి అకాల వర్షానికి పలు గ్రామాల రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు అష్టకష్టాలుపడ్డారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఏర్పడిన శక్తి తుపాను వల్ల ఆదివారం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. దాదాపు 7 మండలాల్లో భారీ వర్షపాతం నమోదు కాగ 5 మండలాలో స్వల్ప వర్షపాతం నమోదైంది. గడిచిన 24 గంటలలో జిల్లా వ్యాప్తంగా 25.2 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. గడిచిన 24గంటలలో జిల్లాలో కురిసిన వర్షపాత నమోదు వివరాలిలా ఉన్నాయి.అత్యధికంగా అయిజ మండలంలో 54.6 మిల్లీమీటర్లు నమోదు కాగ, అలంపూర్ మండలంలో ఎలాంటి వర్షపాతం నమోదు కాలేదు. ధరూర్ 3.8, కేటిదొడ్డి 38.6, గద్వాల 28.6, మల్దకల్ 7.4, గట్టు 8.6, వడ్డేపల్లి 34.2, రాజోలి 48.4, మానవపాడు 53.0, ఉండవెల్లి 1.4, ఇటిక్యాల 23.2 మి.మీ నమోదైంది. శక్తి తుపాన్ఎఫెక్ట్ మరో రెండు రోజులపాటు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది.



ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

# గుడ్ మార్నింగ్ మణికొండతో సమస్యల పరిష్కారం

## బస్తీలలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ



గండిపేట,మే19(ప్రభాత ఉదయం) మణికొండ మున్సిపాలిటీ పరిధిలో గుడ్ మార్నింగ్ మణికొండతో సమస్యలను పరిష్కరించేందుకు బీఆర్ఎస్ పార్టీ చొరవ చూపడం జరుగుతుందని మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నట్లు వివరించారు.బీఆర్ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో అల్కాపూర్ టౌన్షిప్ స్వామి వివేకానంద పార్క్ దగ్గర నుంచి స్కాలర్ స్కూల్,పరిసర ప్రాంతాలను సందర్శించారు.ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్కాలర్ స్కూల్ ప్రాంత రోడ్డు మొత్తం గుంతలమయంగా అధ్వాన్నంగా తయారైందని,కొత్తగా రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు.జిహెచ్ఎంసి మాదిరిగి మణికొండ మున్సిపాలిటీలో నిర్మాణ వ్యర్థాల తొలగింపు చేపట్టాలన్నారు.ఓ పక్క వేసవి కావడంతో నీటి కొరకు ఇబ్బంది పడుతుంటే కొంతమంది బాధ్యతా రహితంగా కార్లను ఆటోలను మంచి నీటితో కడుగుతున్నారని వాపోయారు.నీటి సంరక్షణ కోసం రోడ్లపై ఇంకుడు గుంతలు నిర్మిస్తే కొంతలో కొంతమేరైనా భూగర్భ జలాలు మెరుగుపడతాయని స్థానికులు కోరుతున్నారు.గతంలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారు నిర్మించిన ఇంకుడు గుంతలు పూర్తిగా కనుమరుగైపోయాయని స్థానిక మున్సిపాలి అధికారులు చొరవ తీసుకొని భూగర్భ జలాల పరిరక్షణ కోసం రోడ్లపై ఇంకుడు గుంతలు నిర్మించే పద్ధతిని చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.పందెం వాగు ద్వారా ప్రవహిస్తున్న మురుగునీరు నెక్నాంపూర్ చెరువులో చేరకుండా మురుగునీరు మూసి వరకు ప్రవహించడానికి ఒక ప్రత్యేక ఛానెల్ ఏర్పాటు చేయడం,ఒక ఎస్టీపీని ఏర్పాటు చేసి మురుగు నీరు శుద్ధి నిర్వహణ చేపట్టాలని స్థానికులు బలంగా కోరుతున్నారు.అల్కాపూర్ టౌన్షిప్ నుంచి నార్సింగి మిలిటరీ రోడ్డును,పుప్పాలగూడ కలిపే 100 ఫీట్ రోడ్లను మున్సిపాలిటీ చొరవ తీసుకోకపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.ఒక ప్రక్క ప్రభుత్వాలు డిజిటల్,ఇండియా డిజిటల్ చెల్లింపులు,విస్తృతంగా ప్రచారం చేస్తూ రెండో ప్రక్క నగదు రూపంలో కాకుండా చెక్ పేమెంట్ ద్వారా చెల్లించి ఒకే రకమైన,ఒకే ప్రాంతాల్లో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్లకు ఎక్కువ శాతం పన్నులు వేయడం జరుగుతుందన్నారు.ప్రజల నిజాయితీని బొంద పెట్టడమే అని ఆరోపించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి,యాలాల కిరణ్,రాజేంద్రప్రసాద్,షేక్ ఆరీఫ్,సుమ నళిని,చెరుకూరి బాలాజీ,ఆరీఫ్ మహమ్మద్,రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు



## కాటన్ సీడ్ ప్యాకెట్ ధర పెంచాలి

### విషయంలో రైతులలో కంపెనీలు,ఆర్గనైజర్లు గందరగోళం సృష్టిస్తున్నారు

### అకాల వర్షానికి నష్టపోయిన వరి ధాన్యం రైతులను అదుకోవాలి...

### విలేకరుల సమావేశం లో గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 19(ప్రభాత ఉదయం)అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లాలో పత్తి సాగు కోసం సిద్ధమైన రైతులకు ప్యాకెట్ కు రూ. 50 రూపాయల తగ్గించడానికి సీడ్ కంపెనీలు సిద్ధమయ్యాయని ఆరోపించారు. సీడ్ కంపెనీలు, ఆర్గనైజర్లు కలిసి రైతులలో గందరగోళం సృష్టిస్తున్నారని, ప్యాకెట్ ధర పెంచకుంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు అన్ని కంపెనీలు సమానంగా జీఎంఎస్ వెరైటీకి రూ.500 రూపాయలు, కన్వెన్షన్ వెరైటీకి రూ. 600 ప్యాకెట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కంపెనీలు ప్రతిసారి ఇలా ప్రవర్తించటం సరికాదు అని,కంపెనీలని ఆర్గనైజర్ల ని ఒక విజ్ఞప్తి చేస్తూ మీరు ఒకరికొకరు సమన్వయం చేసుకొని రైతుకి ప్యాకెట్ కి గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. నడిగడ్డలో రైతులు ఇంత పెద్ద ఎత్తున సీడ్ కాటన్ పండిస్తుంటే, వారు పండించిన సీడు పత్తితోనే ఆర్గనైజర్లు లబ్ధి పొందుతున్నారని, రైతుల కష్టం దోచుకోకుండా మంచి ధర కల్పించి రైతులకి అండగా ఉండాలని సీడ్ కంపెనీలకు,ఆర్గనైజర్లకు సూచించారు. ఆరుగాలం కష్టపడి అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి పంట సాగు చేసిన రైతులు కళ్ళముందే పంట నేల పాలైతే రైతన్న గుండె తరుక్కుపోతుందన్నారు ఆదివారం కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గ పరిధిలోని ఐకెపి కొనుగోలు సెంటర్ల వద్ద పెద్ద ఎత్తున ధాన్యం తడిసి ముద్దయిందని, ప్రభుత్వం తడిచిన ధాన్యం కొనుగోలు చేసి రైతాంగాని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చక్రిదర్ రావు, మోనేష్, శేఖర్ నాయుడు, బీచుపల్లి, వెంకటేష్ నాయుడు, గంజిపేట రాజు, కొళాయి భాస్కర్, కంగారు తిమ్మప్ప, అంజి, ముని మౌర్య,రాముడు, గోవిందు,కృష్ణ రెడ్డి,గంగాధర్,శ్రీనివాసులు,రోల్లి కృష్ణ, ప్రహ్లాద్, నరసింహులు, ఆంజనేయులు, రాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ

### ప్రజావాణికి 53 ఫిర్యాదులు..

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా,మే19(ప్రభాత ఉదయం) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిషరించాలని రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 53 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ సి.నారాయణరెడ్డి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిషరించాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు.ఒకవేళ వినతులు పరిషారం కానట్లయితే,అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొన్నాలని సూచించారు.అధికారులందరూ ఈ-ఆఫీసు ద్వారా కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా జిల్లా స్థాయి శాఖలకు, సామాజిక మాధ్యమంలో ట్విట్టర్ అకౌంట్ ఉ ండాలన్నారు.రెవెన్యూ శాఖ24,ఇతర శాఖలకు29, మొత్తం 53 దరఖస్తులు అందాయి.ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ను వేగవంతం చేయాలని,ఈ నెల 25 లోపు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.గ్రామాలలో,మున్సిపాలిటీల పరిధిలో తాగునీటి కొరత ఏర్పడకుండా చూడాలని డీపీఓకు, మున్సిపల్ కమిషనర్లకు,మిషన్ భగీరథ అధికారికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




పుచ్చల పల్లి సుందరయ్య చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ సీ పి ఎం కార్యదర్శి జే రుద్ర కుమార్

## ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య

బుద్వేల్, మే 19(ప్రభాత ఉదయం): స్వాతంత్ర్య సమరయోధులు తెలంగాణ రైతంగ పోరాట యోధులు. పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శమని సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ అన్నారు. సోమవారం కాటేదాన్ లోని మండల నాయకులు కల్లేపల్లి ప్రకాష్ అధ్యక్షతన పుచ్చల పల్లి సుందరయ్య 40 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని కొనియాడారు. సుందరయ్య భూస్వామి కుటుంబంలో పుట్టి కూడా చిన్ననాటి నుంచి అంటరానితనం, కుల వివక్ష, అసమాతలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. కుల వ్యవస్థను మార్చాలని, ఆయన తల్లిదండ్రులు పెట్టిన సుందర రామిరెడ్డి అనే పేరును కుల సూచికగా ఉన్నందున సుందరయ్యగా మార్చుకున్నా గొప్ప సామాజిక స్పృహ కలిగిన మంచి నాయకులు అన్నారు. పార్లమెంటుకు సైకిలు మీద వెళ్లిన ఒకే ఒక వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. అప్పటి ప్రధాని సుందరయ్యకు సైకిల్ పెట్టుకోవడం కోసం పార్లమెంటులో ఒక పార్కింగ్ కూడా ఏర్పాటు చేశారన్నారు. వందల ఎకరాల భూములను పేదల ప్రజలకు పంచిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. తనకు పిల్లలు పుడితే డబ్బులు సంపాదించాలని, బంగ్లాలు సంపాదించాలని, ఆస్తులు సంపాదించాలని తనలో స్వార్థం ఏర్పడుతుందని ఒకే ఒక ఆలోచనతో తన భార్యకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించిన మహోన్నత మైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. అలాంటి వ్యక్తి ని నేటి సమాజంలో ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాజేంద్రనగర్ మండల నాయకులు బలరాం, అంజయ్య, పకీర , బి అంజయ్య , కృష్ణ , రమేష్, లక్ష్మణ్, అఫ్సర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు



## అగ్ని ప్రమాదాల నివారణకు చొరవ తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా,మే19(ప్రభాత ఉదయం) ఇటీవల భారీ అగ్నిప్రమాదం నేపథ్యంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఫైర్ ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ...ఆదివారం తెల్లవారుజామున నగరంలోని చార్మినార్ సమీపంలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది మృతి చెందారు.ఐకానిక్ చార్మినార్ నుండి 100 మీటర్ల కంటే తక్కువ దూరంలో ఉన్న'గుల్జార్ హౌస్' భవనంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని,దాని ద్వారా 17 మంది మరణించడం చాలా బాధకరమైన విషయమని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.ఇలాంటి సంఘటనలు ఎక్కడ పునరావృతం కాకుండా రంగారెడ్డి జిల్లాలో అక్రమ విద్యుత్ కనెక్షన్ ఉన్నట్లయితే వాటి ద్వారా ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టము కలగకుండా ఉండేలా మున్సిపల్ కమిషనర్లు,విద్యుత్ శాఖ అధికారులు సమిష్టిగా పని చేస్తూ జిల్లాలో ఎక్కడ అక్రమ విద్యుత్ కనెక్షన్ లేకుండా చూడాలని సూచించారు.అలాంటి కలెక్షన్లు ఏమైనా ఉన్నట్లు గమనించి వాటిని తొలగించాలని,ప్రజలకు వాటి ద్వారా జరిగే ప్రమాదాలు,ప్రాణ నష్టం గురించి తెలియజేయాలని తెలిపారు. అక్రమ కనెక్షన్ లేకుండా చూడాలని,వారం రోజులపాటు జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అక్రమ విద్యుత్ కనెక్షన్లు లేకుండా చూసి ఎక్కడైన అలాంటి అక్రమ కనెక్షన్లు ఉన్నట్లయితే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా విద్యాసంస్థలు, ఆశుపాత్రులలో,కమర్షియల్ ఏరియాలలో ఫైర్ సేఫ్టీ పాటిస్తున్నారా లేదా కూడా పరిశీలించాలన్నారు. లూజ్ కనెక్షన్ లేకుండా,వైరింగ్ బాగుందా లేదా చూడాలని మున్సిపల్ కమిషనర్లకు,విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రమాదాలు నివారించుటకు సంబంధిత అధికారులు అందరూ కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఫైర్ అధికారులు అప్రమత్తంగా ఉండటంతో పాటు ఫైర్ సేఫ్టీ పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో ఫైర్ అధికారులు,విద్యుత్ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంబాగ్ విద్యుత్ శాఖ అధికారుల మొబైల్ నంబర్లు మార్పు

### విద్యుత్ సమస్యలు ఉంటే ఇకనుండి ఈ నెంబర్లకు ఫోన్ చేయండి

గండిపేట, మే 19(ప్రభాత ఉదయం) విద్యుత్ శాఖ అధికారుల మొబైల్ నెంబర్లు మారినట్లు ఇబ్రహీం బాగ్ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ అంబేద్కర్ తెలిపారు. ఇకనుండి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఉంటే ఈ నంబర్లకు ఫోన్ చేయాలని ఆయన కోరారు. గతంలో బిఎస్ఎన్ఎల్ ఫోన్ నెంబర్లు ఉండేవని ఇకనుండి ఎయిర్టెల్ నంబర్లు వాడుకలో ఉంటాయన్నారు.

డి ఈ మొబైల్ నెంబర్: 8712469551
ఏడిఈ మొబైల్ నెంబర్: 8712469552
అసిస్టెంట్ ఇంజనీర్ (ఇబ్రహీం భాగ్)
మొబైల్ నెంబర్: 8712469557
అసిస్టెంట్ ఇంజనీర్ (నార్సింగి)
మొబైల్ నెంబర్ 8712469560
ఫిర్యాదుల కోసం: 8712469586




## సులేమాన్ నగర్ డివిజన్‌లో సమస్యలు పరిష్కరించాలి

### సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొమ్మద్ జహీరుద్దీన్

రాజేంద్రనగర్,మే19(ప్రభాత ఉదయం) సులేమాన్ నగర్ డివిజన్ లో సమస్యలను పరిష్కరించాలని రాజేంద్రనగర్ మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ డాక్టర్ కె.రవికుమార్ ను సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొమ్మద్ జహీరుద్దీన్ కోరారు.ఈ మేరకు సమస్యలను డీసీని కలిసి సమస్యను వివరించారు.ఈ సందర్భంగా జహీరుద్దీన్ మాట్లాడుతూ...సులేమాన్ నగర్ డివిజన్ లో దోమలు,వీధి దీపాలు,వీధిలో పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.ఈ మేరకు సానుకూలంగా స్పందించిన డీసీ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సైద్ అమీర్,షేక్ అమీర్,మహమ్మద్ నవాజ్,జుబేర్,సైద్ షకీల్,అబ్దుల్ రెహమాన్,రవి కుమార్,మొహమ్మద్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నగర్ బస్తీ సమస్యలు పరిష్కరించాలి

### మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

### లిబస్తీలో గుంతల మయంగా మారిన రోడ్లు

రాజేంద్రనగర్,మే19(ప్రభాత ఉదయం) ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తుందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజావాణిలో సమస్యలను తెలుసుకున్నారు.ప్రధానంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ బస్తీ ప్రధాన రహదారి బిటి రోడ్డు కొంత మేరకు గుంతలమయంగా మారి ప్రజలకు ఇబ్బందికరంగా మారిందన్నారు.ఆ రోడ్డును దాదాపుగా 25 మీటర్ల వరకు మరమ్మత్తులు చేసి వినాయక్ నగర్ రహదారిని బాగు చేయాలని కోరారు.అదేవిధంగా స్ట్రీట్ లైట్ మరమ్మతులు చేయలేని కారణంగా అంధకారంలో వినాయక నగర్ బస్తీలో దొంగలు పడి ఇళ్లలోని సామాగ్రిని దోచుకెళ్తున్నారన్నారు.వీధిదీపాల మరమ్మతులు చేయించాలన్నారు.అదేవిధంగా కొన్నిచోట్ల సీసీ గాని,బీటీ గాని రోడ్డు లేక వినాయక్ నగర్ ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.తెలుసుకున్న ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.



## మంచినీటి సమస్యను పరిష్కరించాలి

### మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్

రాజేంద్రనగర్,మే19(ప్రభాత ఉదయం) మంచినీటి సమస్యలను పరిష్కరించాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు.ప్రజావాణిలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ లో మంచి నీరు,సివరాజ్ పైప్ లైన్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతుండటంతో ప్రజావాణిలో రాజేంద్రనగర్ వాటర్ బోర్డు జిఎం సాయి లక్ష్మి కోరారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ కురుమ మాట్లాడుతూ..పలుమార్లు జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోని పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇప్పటికైనా వినాయక్ నగర్ ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకొని సివరేజ్ పైప్ లైన్ తో పాటు వినాయక్ నగర్ ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూడాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్,ఎన్.రాముయాదవ్,చిరంజీవి, అరుణ్ ముదిరాజ్,భూదేవి,అశోక్ కుమార్,సురేష్ ముదిరాజ్,నరేష్ యాదవ్ పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608

# ప్రజావాణికి 73 ఫిర్యాదులు



గద్వాల జిల్లా ప్రతినిధి, మే19 (ప్రభాత ఉదయం)ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి 73 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే19 (ప్రభాత ఉదయం)ప్రజల రక్షణ, శాంతి భద్రతలకు సంబందించిన ఫిర్యాదుల పై ఎప్పటికప్పుడు సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారుల నుండి 13 అర్జీలను జిల్లా ఎస్పీ ఆలంపూర్ , గద్వాల్ సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆయా ఫిర్యాదులకు సంబంధించి తీసుకున్నా చర్యలను సర్కిల్ అధికారులను అడిగి తెలుసుకోవడం తో పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లతో ఫోన్ లో మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారి, అమాయక ప్రజలను చీటింగ్ చేసే వారిపై, దౌర్జన్యాలకు పాల్పడే వారి పై , భూ కబ్జాలు చేసే వారి పై చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలని, మహిళల భద్రతకు సంబంధించి మహిళలను వేదింపులు, దుర్భాషలడటం, బెదిరింపుల పై సత్వరం స్పందించడం తో పాటు భాద్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులు, భార్యాభర్తల మధ్య కుటుంభ సమస్యలను సునితమైనవి గా భావించి ప్రతి శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డి. ఎస్పీ కార్యాలయ ఆవరణలో నిర్వహించే కౌన్సిలింగ్ కు పంపి అవగాహన కల్పించే టట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సివిల్ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు పోలీస్ స్టేషన్ లలో స్వీకరించబడవు అనే విషయాన్ని పిర్యాదు దారులు గ్రహించాలని, వాటిని కోర్టు లలో పరిష్కరి%శీ%చుకోవాలని అన్నారు.

భూ వివాదాలకు సంబంధించి - 06 ఫిర్యాదులు,

భర్త వేధింపులకు సంబందించి - 01 పిర్యాదు,

గొడవలకు సంబంధించి - 02 పిర్యాదులు, ప్లాట్స్ కబ్జా, భూమీ కబ్జా, ప్లాట్ పై ఇతరులు లోన్ తీసుకోవటం గురించి - 03 పిర్యాదులు.

ఇతర అంశాలకు సంబంధించి- 01పిర్యాదులు అందాయి.

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్ కుయుక్తులు

### స్వర్ణదేవాలయంపై దాడికి యత్నం

### తిప్పకొట్టిన భారత సైన్యం

### వీడియోలు విడుదల చేసిన ఆర్మీ



న్యూఢిల్లీ, మే19 (ప్రభాత ఉదయం) పాకిస్తాన్ దాష్టీకాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నారు. భారత దేశంలో ప్రార్థనామందిరాలు, ఆలయాలపై దాడులు చేయడం ద్వారా అంతర్గత విభేదాలకు తెరలేపాలని చూసింది. ఇటీవలి దాడుల్లో ఇదే లక్ష్యంగా భారత్‌లో ప్రముఖ స్థలాలపై డ్రోన్ దాడులకు తెగించింది. ఇందులో స్వర్ణదేవాలయం కూడా ఉన్నట్లు సైనికాధికారులు ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ ను జీర్ణించుకోలేని పాకిస్థాన్.. మనదేశం మీదకు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ తర్వాత అక్కసుతో పంజాబ్‌లో అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు. వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టామని తెలిపారు. మన ఆపరేషన్ తర్వాత పాక్ దాడులకు పాల్పడుతుందని భారత సైన్యం అంచనా వేసింది. మిలిటరీ టార్గెట్లతో పాటు- పౌరులకు చెందిన సదుపాయాలు, మతపరమైన ప్రాంతాలపై రెచ్చగొట్టే చర్యలు ఉండొచ్చని ఊహించింది. పాక్‌కు ఎలాంటి కచ్చితమైన లక్ష్యాలు లేవని తెలుసు. గోల్డెన్ టెంపుల్‌ను లక్ష్యంగా చేసుకొనే అవకాశాలు కనిపించాయి. ముందుగానే ఊహించడంతో దానికి అదనపు రక్షణ కల్పించాం. పూర్తిగా సిద్ధమయ్యాం. మన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్స్.. పాకిస్థాన్ సైన్యం ప్రణాళికలను తిప్పికొట్టారు. మన స్వర్ణ దేవాలయంపై ఒక్క గీత కూడా పడకుండా అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారని మేజర్ జనరల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత సైన్యం పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ మెరుపు దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. దాంతో వందలాదిగా పాక్ డ్రోన్స్, మిసైల్స్‌ను భారత్‌పై ప్రయోగించింది. మన ఎస్-400, ఆకాశ్ తదితర మన గగనతల రక్షణవ్యవస్థలు అద్భుతరీతిలో వాటిని నేలమట్టం చేశాయి. వాటిని ఎక్కడికక్కడ కూల్చేశాయి. దానికి సంబంధించిన వీడియోను వెస్టర్న్ కమాండ్ పోస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇక పాక్ డ్రోన్లు, మిస్సైళ్ల శకలాలు చెల్లాచెదురుగా పడిన వీడియోలు పెద్దఎత్తున సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే.




## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

### ఏఓ సాజిద్ రెహ్మాన్

గద్వాల జిల్లా ప్రతినిధి, మే19 (ప్రభాత ఉదయం)ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని కేటిదొడ్డి ఏఓ సాజిద్ రెహ్మాన్ తెలిపారు. సోమవారం కేటిదొడ్డి మండల పరిధిలోని ఆయా క్లస్టర్ పరిధిలోని రైతువేధికలో ఫార్మర్ రిజిస్ట్రీ పై ఏఈఓలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చింతలకుంట రైతు వేధికలో ఏఇఓ భరత్ సింహ ఫార్మర్ రిజిస్ట్రీ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ... ప్రతి రైతు తనకున్న భూములకు సంబంధించిన వివరాల సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ ఉంటుందని, దీనికి రైతులందరూ ఆధార్ లింకు ఉన్న సెల్ ఫోన్, ఆధార్ కార్డ్, పట్టా పాస్ బుక్ తెచ్చుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో రైతన్నలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ చేపట్టిందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు ప్రతి అన్నదాతకు ఆధార్ మాదిరి ఫార్మర్ రిజిస్ట్రేషన్ పేరుతో 11 అంకెల సంఖ్యతో గుర్తింపు కార్డులను(ఐడీ కార్డులు) జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.పీఎం కిసాన్‌కు దరఖాస్తు చేసుకునే కొత్త రైతులతో పాటు.. వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతుకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు కార్డును జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్డు ఆధార్ తరహాలోనే 11 అంకెల సంఖ్యతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ పేరుతో ఉంటుందని, ఈ గుర్తింపు కార్డునే ప్రతి రైతుకు తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ 11 అంకెల సంఖ్యను ఎంటర్ చేస్తే రైతు పేరు.. వారి స్వగ్రామం, ఏయే సర్వే నంబర్లలో ఎంత భూమి ఉంది, ఆ భూమి యొక్క సారం, అందులో పండించగల పంటలు, రైతులకు ఉన్న అప్పుల వివరాలు.. అలాగే పీఎం సమ్మాన్ నిధి.. ఇతర వ్యవసాయ పథకాల ద్వారా పొందిన లబ్ధి వంటి ముఖ్యమైన సమాచారం తెలుసుకోవచ్చు అని తెలిపారు.




## ఆర్టీసీ బస్సు బోల్తా.. ముగ్గురికి గాయాలు

కొత్తకోట,మే19(ప్రభాత ఉదయం) ఆర్టీసీ బస్సు బోల్తా పడటంతో ముగ్గురికి గాయాలైన సంఘటన సోమవారం కొత్తకోట మండలంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం %ు 09 % 7978 నెంబర్ గల ఆర్టీసీ బస్సు కడప నుంచి సికింద్రాబాద్ వెళ్తుండగా కొత్తకోట మండలం పాలెం గ్రామం జాతీయ రహదారిపై అదుపుతప్పి రోడ్డు కిందికి వెళ్లి బోల్తా పడ్డదని. ఈ ప్రమాద సమయంలో బస్సులో 37 మంది ప్రయాణికులున్నారని వీరిలో కర్నూలు ప్రాంతానికి చెందిన ముగ్గురికి సల్ప గాయాలు కాగా వారిని ప్రధమ చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై ఆనంద్ తెలిపారు.



## బాలానగర్‌లో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలి

### అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి,మే 19 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ లోని పంచవతి అపార్ట్మెంట్ వాసులు డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లడం లేదని, అలాగే రానున్న వర్షాకాలన్ని దృష్టి లో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ లైన్ క్లియర్ చేయాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అధికారులతో కలిసి ఆయా ప్రాంతంలో పర్యటించారు. ఈ నేపథ్యంలో డివిజన్ పరిధిలోని పంచవతి అపార్ట్మెంట్ వాసులకు రానున్న వర్షాకాలంలో వరద నీరు లోతట్టు ప్రాంతాల్లోకి రాకుండా సంబందిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ ఆషా, అసిస్టెంట్ ఏఈ కవిత, వర్క్ ఇన్స్పెక్టర్ రాములుతో పాటు స్థానికులు వెంకట్ రెడ్డి, దేవులపల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు




## హోప్ ఆఫ్ హంగర్ సంస్థ నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందించడం అభినందనీయం

### కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి,మే 19 (ప్రభాత ఉదయం) హోప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా డివిజన్ పరిధిలో ఉన్న వృద్ధ నిరుపేద మహిళలకు బియ్యము, నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు, వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. మా డివిజన్ లో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని కాబట్టి అటువంటి వారిలో ఒంటరిగా జీవిస్తూ నిరుపేదలైన వృద్ధ మహిళలను ఎంపికచేసి వారికి బియ్యం, కిరాణా సరుకులు అందించడం జరిగిందని అన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తూ, సమాజసేవ చేయాలనే మంచి ఉద్దేశంతో బృందంగా ఏర్పడి ఎంతోమంది పేదవారి బ్రతుకుల్లో వెలుగులు నింపుతున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ రానున్న రోజుల్లో కూడా ఇంకా ఎక్కువ మంది పేదవారికి సహాయసహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో షౌకత్ అలీ మున్నా, వెంకటేశ్వరావు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన సమస్యలను పరిష్కరించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే19 (ప్రభాత ఉదయం)గిరిజన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శ్రీసంత్ సేవాలాల్ సేన సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ఎం. రవి నాయక్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన తండా పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని, పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రమాణాలు మెరుగుపరుచుటకు తండాల అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. సంవత్సరానికి కోటి రూపాయలు ప్రతి గ్రామపంచాయతీకి కేటాయించాలని గిరిజన రైతులకు రైతు భరోసా ఎకరాకు రూ. 10 వేలు చొప్పున సంవత్సరానికి రెండు పర్యాయాలు వ్యవసాయ సీజన్ లోనే సకాలంలో అందజేయాలని, నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలు , ఎరువులు సబ్సిడీపై సరఫరా చేసి గిరిజన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా కమిటీ సభ్యులు ఎన్ భీమా నాయక్, ఎం.శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608